## ఎంపీటీసీ సహా 72 కుటుంబాలు బీఆర్ఎస్‌లోకి..



ఎంపీటీసీ తిరుపతమ్మను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కందాళ

కూసుమంచి రూరల్, అక్టోబర్ 30: మండలంలోని గట్టుసింగారం ఎంపీటీసీ బారి తిరుపతమ్మ, యాదవ సంఘం జిల్లా నాయకుడు బారి మల్సూరు, పద్మశాలీ సంఘం నాయకుడు లగిశెట్టి వీరబాబు, యువజన నాయకుడు మూడ్ వీరబాబు తోపాటు 72 కుటుంబాల వారు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి అయిన కందాళ ఉపేందర్‌రెడ్డి ఆదివారం రాత్రి గట్టుసింగారంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో వారు వచ్చి ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలో చేరిన అందరికీ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు బానోత్ శ్రీనివాస్, ఇంటూరి శేఖర్, షేక్ అలీ, చాట్ల పరుశురామ్, వాకా సుధారాణి, వెల్లంపల్లి కోటేశ్వరరావు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు ప్రజల ఆప్తుడు 'కందాళ'

### ఎమ్మెల్యే కుమార్తె దీప్తిరెడ్డి



కాకరవాయిలో కందాళకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న కందాళ దీప్తిరెడ్డి

తిరుమలాయపాలెం, అక్టోబర్ 30: పాలేరు నియోజకవర్గ ప్రజల ఆప్తుడు తన తండ్రి కందాళ ఉపేందర్‌రెడ్డి అని బీఆర్ఎస్ అభ్యర్థి కుమార్తె దీప్తిరెడ్డి పేర్కొన్నారు. స్థానికుడైన తన తండ్రి నిత్యం అందుబాటులో ఉంటూ ఇక్కడి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నారని గుర్తుచేశారు. అన్ని వర్గాల ప్రజల ఆపద్బాంధవుడైన తండ్రి కందాళను ఈ ఎన్నికల్లో మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి విజయం కోసం మండలంలోని కాకరవాయి, బీరోలులో సోమవారం ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని వర్గాల పేదలకు తన తండ్రి శక్తిమేరకు సహాయ సహకారాలు అందించారని గుర్తుచేశారు. నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశారని అన్నారు. ప్రజలందరూ వీటిని గమనించి కారు గుర్తుకు ఓటు వేసి తన తండ్రికి రెండోసారి, సీఎం కేసీఆర్‌కు మూడోసారి భారీ విజయాన్ని అందించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు బోడ మంగీలాల్, చావా వేణు, బాషబోయిన వీరన్న, దేవరం దేవేందర్‌రెడ్డి, వీరబోయిన మౌనిక, శ్రీనివాస్, వంచర్ల అలివేలమ్మ, ఏనుగుల మాలతి, వచంర్ల సత్యనారాయణరెడ్డి, ఏనుగుల శ్రీధర్, కొప్పుల శ్రీనివాసరెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చెక్కు అందజేత



మృతుడి భార్యకు నగదును అందజేస్తున్న సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావు

ఎర్రుపాలెం, అక్టోబర్ 30: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో క్లర్క్‌గా విధులు నిర్వహిస్తూ నాగిరెడ్డి నాగేశ్వరరావు ఇటీవల మృతిచెందాడు. సహకార సంఘం నుంచి అతనికి రావాల్సిన బెనిఫిట్స్ రూ.5,57,152 చెక్కును జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఎర్రుపాలెం బ్రాంచ్ మేనేజర్ మగినం వీరభద్రం, సహకార సంఘం అధ్యక్షుడు మూల్పూరి శ్రీనివాసరావు మృతుడి భార్య నరసమ్మకు సోమవారం అందించారు. కార్యక్రమంలో సహకార సంఘం బాధ్యులు రామిశెట్టి ఏసుబాబు, చీరాల మహేశ్‌బాబు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

- జిల్లాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి
- ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ కమిషనర్ నితేశ్ వ్యాస్
- ఏర్పాట్లపై కలెక్టర్, సీపీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష





వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్, సీపీ విష్ణు ఎస్ వారియర్

మామిళ్లగూడెం, అక్టోబర్ 30: రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల పోలింగ్‌ను సజావుగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల్లో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ కమిషనర్ నితేశ్ వ్యాస్ సూచించారు. పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, సన్నద్ధతపై జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో న్యూఢిల్లీ నుంచి నితేశ్ వ్యాస్, హైదరాబాద్ నుంచి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ముఖ్య అధికారి వికాస్‌రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాస్ మాట్లాడుతూ.. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణలో సమయపాలన పాటించాలని సూచించారు. పోటీ చేసే ప్రతి అభ్యర్థికీ ఓటరు జాబితా వివరాలు అందించాలని, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అభ్యర్థుల సమక్షంలోనే ఈవీఎంల రెండో విడత ర్యాండమైజేషన్ చేపట్టాలని, అభ్యర్థులు అధికంగా ఉంటే సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని, ఈవీఎం యంత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూంలు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈవీఎం యంత్రా లు తరలించే అధికారులకు అవసరమైన భద్రత కల్పించాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలను తప్పకుండా అమలు చేయాలని, సీ విజల్ యాప్‌ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్లాలని సూచించారు. నవంబర్ 3 నుంచి ఎన్నికల పరిశీలకుల క్షేత్రస్థాయి పర్యటన ఉంటుందని, అందుకోసం జిల్లాల్లో అధికారులు సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ వీసీలో ఖమ్మం నుంచి కలెక్టర్ వీపీ గౌతమ్, సీపీ విష్ణు, అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, ఇతర అధికారులు ప్రసాద్‌రావు, ఏ.శ్రీనివాస్, విజయకుమారి, చంద్రమౌళి, కిషన్‌రావు, శ్రీనివాసరెడ్డి, అజయ్‌కుమార్, గణేశ్, ప్రసన్నకుమార్, అరుణ, రాంబాబు, సత్యనారాయణ, మదన్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతికి చిరునామా పాలేరు నియోజకవర్గం

- ఎమ్మెల్యే కందాళ తోనే పెద్దతండాకు మహర్దశ
- బీఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్

ఖమ్మం రూరల్, అక్టోబర్ 30: నెర్రెలు వారిన నేలలకు జవసత్వాలు పోసి పాలేరు నియోజకవర్గాన్ని ప్రగతిపథంలో నిలిపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆ పార్టీ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కృషితోనే మండలంలోని పెద్దతండా వంటి పంచాయతీలకు మహర్దశ పట్టిందని అన్నారు. మండలంలోని జలగంనగర్, నాయుడుపేట, పెద్దతండా తదితర కాలనీల బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో మండల కేంద్రంలోని బానోత్ (గిస్కా) కృష్ణ స్వగృహంలో ఆయన అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బెల్లం వేణు మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే కందాళ చొరవతో గడిచిన ఐదేళ్లలో పెద్దతండా గ్రామం శరవేంగా అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ పంచాయతీలో దాదాపుగా వెయ్యి మంది ఆసరా పింఛన్‌దారులు ఉన్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో కందాళ విజయం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు అహర్నిశలూ శ్రమించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు యండపల్లి వరప్రసాద్, బెల్లం ఉమ, గూడ సంజీవరెడ్డి, బానోత్ మోహన్, బానోత్ రెడ్యానాయక్, గడ్డా వీరన్న, చీరాల వీరభద్రం, మేకల ఉదయ్, మానుకొండ శ్రీను, శీలం రవికుమార్, అంజిబాబు, కొట్టె నాగభూషణం రంజిత్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.


మహారాజ శ్రీ గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ జూడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టు సత్తుపల్లి
ఒ.యస్. నెం.50/2023

బిట్వీన్ :
1) కొట్టే మాధవి
2) కొట్టే తిశాంత్ ప్రద్యుత్ ......వాదులు
మరియు
1) కొట్టే ధనలక్ష్మి
2) కొట్టే కోటేశ్వరరావు ....ప్రతివాదులు
3) ఎవరికి సంబంధించితే వారికి

నోటీసు

పైన తెలిపిన వాదులు లేటు కొట్టే హరిబాబు గారి భార్య మరియు కుమారుడు అయి ఉన్నారు. లేటు కొట్టే హరిబాబు గారు ది. 10-03-2021 మరణించినారు. వారికి వాదులు తప్ప ఇతర రక్త సంబంధీకులు ఎవరూ లేరు. కావున వాదులను లేటు కొట్టే హరిబాబు గారి చట్టబద్ధమైన వారసులుగా ప్రకటించమని పైన తెలిపిన కోర్టు నందు డిక్లరేషన్ ఆఫ్ లీగల్ హెయిర్స్ దావాను దాఖలు పరిచినారు. ఇట్టి దావా ది. 13/11/2023న వాయిదా ఉన్నది. ఎవరికైన ఏమైన అభ్యంతర, ఆక్షేపణలు ఉన్న యెడల మీరు స్వయంగా కాని లేక మీ న్యాయవాది ద్వారా గాని ది. 13/11/2023 ఉ॥ గం॥ 10:30 ని॥లకు పైన తెలిపిన కోర్టు వారి నందు హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

//కోర్టు వారి అనుమతితో//
బిల్లా శ్రీనివాసరావు, బిల్లా క్రాంతి కుమారి
న్యాయవాదులు, ఖమ్మం.
సెల్ : 9951232022, 9848962544.


## కాంగ్రెస్ పార్టీ నాయకులు అరాచకవాదులు

### సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు

బోనకల్లు, అక్టోబర్ 30: స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టివిక్రమార్క రౌడీలను, గుండాలను ప్రోత్సహిస్తున్నారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. సీపీఎం కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉమ్మనేని రమేశ్‌తోపాటు, ఆయన తండ్రి బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులపైనే దాడులు చేసే సంస్కృతి ఉందని గుర్తు చేశారు. సొంత పార్టీల వారిపైనే దాడులు చేస్తున్న వీరిని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ఎందుకు ప్రోత్సహిస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గోవిందాపురం-ఎల్ గ్రామంలో ఎర్రబోయిన నాగేశ్వరరావును హత్య చేయడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా మల్లు భట్టివిక్రమార్క ఆయన సతీమణి నందిని ఇలాంటి అరాచకవాదులను, రౌడీలను పెంచి పోషించవద్దని హితవు పలికారు. సమావేశంలో నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, కేతినేని ఇందు, గుగులోతు పంతు, ఏడునూతల లక్ష్మణరావు, కోట కాటయ్య పాల్గొన్నారు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

WANTED

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

HMDA అప్రూవ్డ్ ప్లాట్లు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

PLOT FOR SALE



★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.
KMM-NT-320527

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.